నేటి దినపత్రిక
18వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,14 నవంబర్ 2024 8 పేజీలు



## సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన విప్‌లు

**మంగళగిరి/నరసాపురం,మేజర్‌న్యూస్ :** మంగళగిరిలో బుధవారం ప్రభుత్వ విఫ్‌లుగా నియమితులైన బొమ్మిడి నాయకర్, శ్రీనివాస్, అరవ శ్రీనివాస్, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజులు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసారు.ప్రభుత్వ విప్‌లుగా నియమించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## శాసనసభ స్పీకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన విప్‌లు



**మంగళగిరి/నర్సాపురం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్‌లుగా నియమితులైన శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్ అరవ శ్రీధర్‌లు బుధవారం శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడునుమర్యాద పూర్వకంగా కలిశారు.
మంగళగిరిలోని స్పీకర్ కార్యాలయంలో పుష్ప గుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప సభాపతి పదవికి ఎమ్మెల్యే రఘురామ నామినేషన్

### - ఏకగ్రీవంగా ఎన్నికయ్యే ఛాన్స్



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఉండి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు బుధవారం అసెంబ్లీలో ఉపసభాపతి పదవికి నామినేషన్ దాఖలు చేశారు.గురువారం పరిశీలించి ఎన్నికైనట్టు ప్రకటించడమే తరువాయిగా మిగిలింది. రఘురామకృష్ణంరాజు ఏకగ్రీవంగా ఎన్నికకానున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈఎంపిక చేశారు.కాగా ఎందరో స్వాతంత్ర సమర యోధులు ,రాజకీయ ఉద్దండులు ,ఫైర్ బ్రాండ్లకు నిలయమైన ఉండి నియోజకవర్గం మరోసారి వార్తలలో ప్రముఖస్థానంలో నిలిచింది.టిడిపికూటమి ప్రభుత్వంలో నేడు ఉండి నియోజక వర్గానికి ప్రాధాన్యతను లభించింది.నరసాపురం మాజీ పార్లమెంట్ సభ్యుడు,నేటి ఉండి నియోజకవర్గ శాసనసభ్యుడు కనుమూరు రఘురామ కృష్ణంరాజును ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి స్థానం వరించింది.గతంలో ఐదు సార్లు శాసనసభ్యునిగా పనిచేసిన రామచంద్ర రాజు (అబ్బాయిరాజు)ఆయా కాలంలలో కొంత కాలంపాటు ఎన్టీఆర్ మంత్రివర్గంలో చిన్న పరిశ్రమలశాఖ మంత్రిగా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు. అనంతరం 20సంవత్సరాలతర్వాత ఉండి నియోజక వర్గంనకు పూర్వవైభవం తిరిగి వచ్చింది యువ నాయకుడు,మాజీ శాసనసభ్యుడు మంతెన రామరాజు కు ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించింది. టిడిపి నాయకుడు జుత్తుగ శ్రీనివాసు సోదరుడు ఉండి నియోజక

- తరువాయి 2లో..

# ఎన్నికల నియమావళి పాటించాలి

### ఉపాధ్యాయ నియోజవర్గ ఎన్నికల నిర్వహణకు 20 పోలింగ్ కేంద్రాలు
### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజవర్గ ఎన్నికల నేపద్యంలో ఎన్నికల కోడ్అమల్లో ఉన్నందున ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ విధిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సూచించారు.స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీలప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ డిశంబరు 5వ తేదీన నిర్వహించే తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజవర్గ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 2,659 మంది ఓటర్లుగా నమోదు అయ్యారన్నారు. నామినేషన్ల స్వీకరణకు ఈనెల 18వ తేదీ వరకు గడువు ఉన్నందున ఇంకా ఆనాటికి మరిన్ని ఓటర్లు చేరే అవకాశం ఉందన్నారు. సాధారణ ఎన్నికలు మాదిరిగానే ఈ ఎన్నికలు కూడా ఎన్నికల నియమావళి అమల్లో ఉంటుందని ఈ దృష్ట్యా ఎన్నికలనియమావళి ఉల్లంఘన జరుగకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

ఎన్నికల నియమావళికి సంబంధించి ఏమైనా ఉల్లంఘన జరిగితే సంబంధిత ఎంసిసి నోడల్ అధికారులను సంబంధిత ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్ల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.సమావేశంలో జిల్లా రెవిన్యూఅధికారి వి.విశ్వేశ్వరరావు,నెరుసు నెలరాజు (బిజెపి),ఆర్. సత్యనారాయణ(ఆమ్ఆద్మీ), డిఎన్ విడి ప్రసాద్ పి.ఆదిశేషు(సిపిఎం)యు. బాలానందం, ఎస్.అచ్యుత్‌బాబు,పి.వి.ఎన్. మూర్తి (టిడిపి), పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం,నగదు వసూలు వంటి చర్యలు ఉపేక్షించేది లేదు ..





## వరకట్నం కేసులో భర్త,అత్త,మామకు 5సం.ల జైలు శిక్ష, రూ.7లక్షల జరిమానా

**ఏలూరు,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా ఆచంట పోలీసు స్టేషనులో 2020లో నమోదైన వరకట్నం కేసులో నిందితులైన పెనుగొండ మండలం చినమల్లం గ్రామానికి చెందిన ఏ.ఆర్.కానిస్టేబుల్ చొడగిరి మహేంద్ర కుమార్, అతని తండ్రి సామ్యూల్, తల్లి మరియమ్మ లపై నేరం ఋజువు కావడంతో ఏలూరు మహిళా కోర్టు 5వ అదనపు జిల్లా జడ్జి జి.రాజేశ్వరి 5సం.లు కారాగార శిక్ష, రూ.7లక్షలు జరిమానా విధిస్తూ బుధవారం సాయంత్రం తీర్పు వెల్లడించారని ఆజిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు తెలిపారు. ఈకేసు వివరాలు ఇలా ఉన్నాయి.పశ్చిమగోదావరి జిల్లా ఆచంట చిన్న పేట కొత్త కాలనీకి కంబత్తుల రత్నరాజు కుమార్తె చైతన్యకు పెనుగొండ మండలం చిన్న మల్లం గ్రామానికి చెందిన చోడగిరి శామ్యూల్ పెద్ద కుమారుడు చౌడగిరి మహేంద్ర కుమార్తె క్రిస్టియన్ సాంప్రదాయం ప్రకారం చిన్న మండలం లూథరన్ చర్చిలో వివాహం జరిగింది. వీరి వివాహం సమయంలో భర్త అత్తమామలు 10 లక్షలు వరకట్నం కింద డిమాండ్ చేయగా 7 లక్షల రూపాయలు, ఒక మోటార్ సైకిల్ కట్న కానుకలుగా ఇచ్చారు. కాపురానికి పంపినప్పుడు 2 లక్షల విలువైన సామాన్లు ఇచ్చారు.వీరి దాంపత్య కాలంలో ఒక కుమారుడు పుట్టాడు. తర్వాత 5 లక్షల రూపాయలు అదనపు కట్నంగా తీసుకురావాలని భార్యను మానసికంగా,శారీరికంగా హింసించాడు. పెద్దల్లో పెట్టి కాపురానికి తీసుకెళ్లాలని పలుమార్లు

- తరువాయి 2లో..

## రహదారులు, రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి

### - జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఇండస్ట్రియల్ జోన్ ఏర్పాటుకు యత్నాలు
### - ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి



**ఏలూరు,సూర్యబ్యూరో :** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాతీయ, రాష్ట్ర రహదారులు, రైల్వేకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.ఏలూరు శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు.

- తరువాయి 2లో..

# పేదలందరికీ గృహ నిర్మాణ పనులకు సంబంధించి మౌలిక వసతులు కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి సారించాలి




– శనివారం వెలుగుబంద కాలనీ సందర్శన

– కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** హౌసింగ్ కాలనీల్లో విద్యుత్, త్రాగునీటి సరఫరా , గార్బేజ్ సేకరణ పై కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హౌసింగ్ నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు స్థితిగతుల పై సమన్వయ శాఖల అధికారులతో, హౌసింగ్ క్షేత్ర స్థాయి అధికారులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, హౌసింగ్ లే అవుట్ లలో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల అధ్వర్యంలో విద్యుత్ లైన్లు, రహదారుల అభివృద్ధి, త్రాగునీరు, అవసరాలకి అనుగుణంగా నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం మూడు అంశాల ప్రాతిపదికన పనులను చేపట్టడం, పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో ప్రతిపాదించిన పనులను పూర్తి చేసేలా చర్యలు, కొత్తగా గుర్తించిన పనులకి ప్రతిపాదనలు పంపడం, మైనర్ పనులను సంబంధిత గ్రామ పంచాయతీ అధ్వర్యంలో చేపట్టడం జరగాలన్నారు.

గతంలో టెంపరరీ విద్యుత్ కనెక్షన్ కి చెంది వాటికీ శాశ్వత కనెక్షన్ గా మార్చడం, అవసరమైన లే అవుట్ లలో విద్యుత్ లైన్లు క్రమబద్ధీకరణ చెయ్యలన్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ కింద టెంపరరీ నీటి సరఫరా కనెక్షన్లు శాశ్వత ప్రాతిపదికన పనులు పూర్తి చెయ్యాల్సి ఉందన్నారు. హౌసింగ్ లే అవుట్ లలో మరిన్ని ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఇల్ల నిర్మాణాలు చేస్తున్న దృష్ట్యా, పట్టణానికి చెందిన వారికి ఇళ్లు కేటాయించినా, ఆయా ప్రాంతాలలో పారిశుధ్యం, ఇతర నిర్వహణ విషయంలో పంచాయతీలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. శనివారం సమన్వయ శాఖల అధికారులతో కలిసి వెలుగుబంద హౌసింగ్ లే అవుట్ ను పరిశీలిం చనున్నట్లు కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి హౌసింగ్ పిడి కె ఎల్ శివ జ్యోతి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ – బి వి గిరి, విద్యుత్ సంస్థ ఎస్ ఈ టి..తిలక్ కుమార్, ఇన్చార్జి జిల్లా పంచాయతి అధికారి ఎమ్. నాగలత , హౌసింగ్ క్షేత్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించిన ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు, మేజర్ న్యూస్:** అసెంబ్లీ సమావేశాల అనంతరం పవర్ పేట క్యాంపు కార్యాలయానికి విచ్చేసి వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య( చంటి).వారి సమస్యలు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి పరిష్కరించారు.

# ఉప సభాపతి పదవికి ఎమ్మెల్యే రఘురామ నామినేషన్

మొదటిపేజీ తరువాయి

వర్గం జనసేన పార్టీ ఇన్చార్జిగా ఉన్న జుత్తుగ నాగరాజు, కాళ్ల మండలం టీడీపీ సీనియర్ నాయకుడు వీరవల్లి శ్రీనివాసులు శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమితులయ్యారు. ఈవిధంగా ఉండి నియోజకవర్గంలో అటు టిడిపి ఇటు జనసేన నేతలకు పదవులు వరించాయి. మరికొన్ని రోజుల్లో మరి కొంత మందికి పదవులు లభించనున్నాయి.

# రహదారులు, రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి

మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్ నియోజక వర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు పలు సమస్యలపై ఎంపీకి వినతి పత్రాలు అందజేశారు. ప్రజల సమస్యలు తెలుసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం సమస్యలపరిష్కారం, అభివృద్ధిని విస్మరించి ప్రజలను అవస్థలకు గురిచేసిందని ఎంపీఆరోపించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాను కేంద్ర మంత్రులు, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ కార్యదర్శులను కలిసి వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలలో ప్రయోగశాలకు అవసరమైన పరికరాలు సమకూర్చేందుకు సి.ఎస్.ఆర్ నిధులు మంజూరు చేయాలని ఎన్.టి.పి.సి చైర్మన్‌ను ఇటీవల కలిసి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపే దిశగా తనవంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు.ప్రజలనుంచి వచ్చే అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు ఆ వివరాలను ఎప్పటికప్పుడు అర్జీదారులకు తెలియజేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. రాష్ట్రంలో బయోగ్యాస్ కు సంబంధించిన యూనిట్లు నెలకొల్పేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందని, ఒక యూనిట్ రూ.130 కోట్లు నుంచి రూ.150 కోట్లతో ఏర్పాటు చేస్తున్నారని, తద్వారా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుకు దోహదం చేస్తుందని ఎంపీ పేర్కొన్నారు. యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగానే బయోగ్యాస్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందని ఎంపీ తెలిపారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానని, ఏలూరు పార్లమెంటును ఇండస్ట్రియల్ జోన్ గా తయారు చేయడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు ఈ కార్యక్రమం లో జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వరకట్నం కేసులో భర్త,అత్త,మామకు 5సం.ల జైలు శిక్ష, రూ.7లక్షల జరిమానా

మొదటిపేజీ తరువాయి

అడిగినా తీసుకెళ్లడానికి నిరాకరించా డు. దానిపై భార్య చైతన్య ఆచంట పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అప్పటి ఆచంట ఎస్సై బి ఎస్ డి ఆర్ ప్రసాద్ క్రైమ్ నెంబరు 179/2020 కేసు నమోదు చేసి సాక్షులను విచారించి కోర్టులో చార్జి షీటు దాఖలు చేశారు. ఈ కేసులో ఆచంట పోలీసులు సాక్షులను ప్రవేశపెట్టి సహకరించారు. బాధితుల తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డివి రామాంజనేయులు సాక్షులను విచారించి వాదనలు వినిపించారు. నేరము రుజువు కావడంతో ఐదవ అదనపు జిల్లా జడ్జి, మహిళా కోర్టు జడ్జి జి రాజేశ్వరి నిందితులైన ఏఆర్ కానిస్టేబుల్ చోడగిరి మహేంద్ర కుమార్, అతనే తండ్రి శామ్యూల్, తల్లి మరియమ్మ లకు ఐదేళ్ల జైలు శిక్ష, 7 లక్షల రూపాయలు జరిమానా విధించారు. జరిమానాగా విధించిన 7 లక్షలు రూపాయలు బాధితురాలైన చైతన్యకు పారితోషకంగా ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసులో మరో సెక్షన్ కింద ముగ్గురు నిందితులకు 6 నెలలు జైలు శిక్ష, వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా విధిస్తూ 5వ వాదనపు జిల్లా జడ్జి రాజేశ్వరి తీర్పు చెప్పారని ఆ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు.

# విధుల్లో నిర్లక్ష్యం,నగదు వసూలు వంటి చర్యలు ఉపేక్షించేది లేదు ..

ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలి ..

పాలకోడేరు తహసీల్దార్ కార్యాలయాన్ని

ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ...

**పాలకోడేరు,మేజర్న్యూస్ :** ప్రభుత్వ శాఖలు పనితీరును మెరుగుపరచుకోవడం తోపాటు, ప్రజల్లో మంచి గుర్తింపు వచ్చేలా మెరుగైన సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం పాలకోడేరు మండలం తాహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల వస్తున్న ఆరోపణలను దృష్టిలో ఉంచుకొని తనిఖీ సందర్భంలో ఉద్యోగులందర్నీ వివిధ అంశాలపై ప్రశ్నించి పలు ఆదేశాలను జారీ చేశారు. ముఖ్యంగా మండలంలో చేపట్టిన సర్వేలకు సంబంధించిన రికార్డులను, పిజిఆర్ఎస్ దరఖాస్తులను, పన్నులు వసూలు రిజిస్టర్లు, వివిధ అనుమతులు సంబంధించిన ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సిబ్బందితో మాట్లాడుతూ అవినీతి ఆరోపణలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని,చర్యలుతీవ్రంగా ఉంటాయని గట్టిగా హెచ్చరించారు.ప్రతి ఒక్కరి పనితీరు మార్చుకోవాలని, నగదు వసూలు ఫిర్యాదులు అనేవి ఎక్కడ వినిపించకూడదన్నారు. ఇటువంటి చర్యలు ఏ ఒక్కరు చేసిన జిల్లా యంత్రాంగం మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని, దీనితో జిల్లా ప్రగతి కుంటుపడుతుందన్నారు. కార్యాలయ పనివేళలను కచ్చితంగా పాటించాలని,అత్యవసర సమయంలో పని వేళలతో నిమిత్తం లేకుండా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ శాఖల పనితీరు ప్రజలలో గౌరవం పెంపొందించుకొనేలా ఉండాలే తప్ప, హేళనగా మాట్లాడుకునే రీతిలో ఉండకూడదని హితవు పలికారు. వివిధ ప్రభుత్వ శాఖలపై ఆరోపణలు రావడం సరైనది కాదని, ప్రజల సంక్షేమంపై, జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టి పనిచేయాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. తనిఖీల సందర్భంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మండల తాహసిల్దార్ ఎన్.బి విజయలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

# డయాఫ్రమ్ వాల్ మీద ఉన్న శ్రద్ధ నిర్వసితుల మీద లేదా..?

**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం–మండలంలోని కొండాయి గూడెం గ్రామంలో శాఖ మహా సభ జరిగింది.ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీటీసీ జయసుధ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా రమ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాయం సీతారామయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి డయాఫ్రమ్ వాల్ మీద ఉన్నా శ్రద్ధ నిర్వసితుల పట్ల లేదా అని ప్రశ్నించారు. 2025 కల్లా డయా ఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చిన చంద్రబాబు కి నిర్వసితుల బాధలు కనబడటం లేదా అని అన్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా నిర్వసితులను పట్టించుకొనే నాధుడే లేడని ఏద్దేవా చేసారు. ఎన్నికలకు మాయ మాటలతో ఓట్లు వేయించి ఇప్పుడు వారు సమస్యలు చెబుతుంటే ఏమి పట్టనట్టు ప్రభుత్వాలు వ్యవహరించడం.తగదని అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే నిర్వసితులతో కలిసి పోరాటం చేస్తామని అన్నారు.

# ఆదిత్యలో రెండవ రోజు "శ్రీ సహస్ర చండీ యాగం

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆవరణ లోని ఆధ్యాత్మిక ప్రాంగణంలో జరుగుతున్న శ్రీ సహస్ర చండీ యాగం రెండవ రోజు ఉదయం 6:55 గంటల నుండి శ్రీ సాయి కోటి నామ లిఖిత మహాయజ్ఞ స్థూపం ఏర్పాటు జరిగినది. విద్యార్థుల అందరూ తాము రాసిన సాయి కోటి రచన పుస్తకాలు స్థూపంలో ఉంచడం జరిగింది.

# పేదల పెన్నిధి డాక్టర్ గంగాధర్




బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్: సేవా దృక్పథంతో పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న ప్రభుత్వ డాక్టర్ గంగాధర్ సేవలు అభినందనీయమని అచ్చయ్యపాలెం సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు అన్నారు. ఆసుపత్రికి వెళితే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ఈరోజుల్లో రూపాయి ఆశించకుండా పేదప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించడం ఎంతో అభినందనీయమని డాక్టర్ గంగాధర్‌ని కొనియాడారు. ప్రపంచ దయ దినోత్సవం సందర్భంగా మండలంలోని అచ్చయ్యపాలెం గ్రామంలో సుమారు 60 మంది పేదలకు బుధవారం ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోఉచిత వైద్యులు ఎవరంటే డాక్టర్ గంగాధర్ పేరు చెబుతారని అన్నారు. ధనార్జనే ధ్యేయంగా పనిచేసేవారు ఎంతోమంది ఉన్నారని కానీ ఎటువంటి లాభాలు ఆశించకుండా తన ఊరి గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నందుకు డాక్టర్ గంగాధర్‌కికృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించే ఎంతో మంది పేదలకు వైద్య సేవలు అందించారని అన్నారు. ఇటీవల నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో అవసరమైన 60 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందించారని వీటి విలువ రూ. 30 వేల రూపాయలు తెలిపారు. నల్లజర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా పనిచేస్తున్న తెల్లం గంగాధర్ ఎంతో దయ గుణంతో ఇటువంటి వైద్య సేవలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇవాంజెలిన్ అశోక్,వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జి వి వి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఒక పోరాట యోధుడికి దక్కిన పురస్కారంగా భావిస్తున్నా : బీజేపీ నేత జిఆర్‌కె



ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:మాజీ పార్లమెంట్ సభ్యులు,ఉండి నియోజకవర్గం శాసన సభ్యులు రఘు రామకృష్ణ రాజుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉపసభాపతిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించడం ఒక పోరాట యోధుడికి దక్కిన పురస్కారంగా భావిస్తున్నాని బుధవారం నూజివీడు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ జి ఆర్ కె రంగారావు అన్నారు. ఈ సందర్భంగా జి ఆర్ కె మాట్లాడుతూ ఆర్ ఆర్ ఆర్ సేవలు రాష్ట్రానికే కాకుండా నూజివీడు శాసనసభ్యులు,మంత్రి కొలుసు పార్థసారథితో సయోధ్యతతో నూజివీడు ప్రాంత అభివృద్ధికి సహాయపడాలని కోరుకుంటూనాని,ఈ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## టిడిపి సభ్యత్వం కార్యకర్తల కుటుంబాలకు భరోసా



ఏలూరు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తల కుటుంబానికి ఒక భరోసా అని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. 2024-26 సంవత్సరాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ పవర్ పేటలోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు,కో-ఆప్షన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులతో కలిసి మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు సభ్యత్వం పొందారు. ఈసందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదప్రజలకు అండగా ఉండే పార్టీ అన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భరోసా కల్పించారని అన్నారు.

తెలుగుదేశం పార్టీ అంటే తెలుగుజాతి గర్వపడే పార్టీ అన్నారు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భవిష్యత్తును చూపించే పార్టీ అని అన్నారు. అటువంటి తెలుగుదేశం పార్టీలో కార్యకర్తనని చెప్పుకోవడానికి కార్యకర్తలు ఎంతో గర్వపడుతున్నారని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పిలుపుతో ఏలూరు నగరంలో అన్ని డివిజన్లో ఎంతో ఉత్సాహంగా నాయకులు,కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని. అదేవిధంగా మన ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ ఒక ప్రణాళిక ప్రకారం నగర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చంటి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారనీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు, క్రమశిక్షణ కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ కాబట్టి ప్రతి ఒక్కరు కూడా సభ్యత్వాన్ని తీసుకోవాలని సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మాజీ ఈడ చైర్మన్ బుద్ధాని శ్రీనివాసరావు కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు,జిన్నూరు కనక నరసింహారావు,దేవరకొండ శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి నాగబాబు,కల్వకొల్లు సాంబ,వంకదారు ప్రవీణ్,గునుపూడి శ్రీనివాసరావు,పాము శామ్యూల్,నున్న కిషోర్,శ్రీ భారతి రవి, ఉచ్చుల సన్నీ తెలుగుదేశం పార్టీ నగర సెక్రెటరీ రెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి సర్వేలో మార్కింగ్‌ని అమలు చేయాలి..

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందిగల ఫ్రాన్సిస్..

బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: మొదట సర్వేలో వేసిన మార్కింగ్ ని అమలు చేయాలని ఆర్థిక స్తోమత లేని నిరుపేద దళితుల ఇళ్లపై మార్కింగ్ చేసి ఇబ్బందులకు గురి చేయవద్దని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ ప్రభుత్వాన్ని కోరారు.

మండలంలోని కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ ఐటీడీఏ పీవో ధాత్రి రెడ్డికి కెవిపిఎస్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఫ్రాన్సిస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్ హెచ్ 365 బీటీ రోడ్డు జీలుగుమిల్లి నుండి పోలవరం మండలం గూటాల వరకు మంజూరు చేసిందని అన్నారు. మొదట సర్వేలో మార్కింగ్ చేశారని మళ్లీ రెండో సర్వే చేసి ఎస్సీ మాల కాలనీ పైన మార్కింగ్ చేశారని రోడ్డు నిర్మాణ పనులు జరిగితే దళితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని అన్నారు.

ఆర్థిక స్తోమత లేని దళితులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. దళితులు ఇల్లు కట్టుకున్న సర్వే నెంబరు 147 బై ఒకటి పరిశీలించి దళితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వగా వాస్తవాలను పరిశీలించి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందుపు గింజ బాబురావు, వెంకటేశ్వరరావు, సిద్ధిరాజు, నాగార్జున, రమేష్, దేవీ రమణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## చేనేతకు బడ్జెట్లో రూ.2 వేల కోట్లు కేటాయించాలి

ఏలూరు,మేజర్‌న్యూస్: చేనేత రంగానికి రాష్ట్ర బడ్జెట్లో రూ. 2 వేల కోట్లు కేటాయించాలని, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఏలూరు జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత అత్యధికమంది చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని

కానీ రాష్ట్ర ప్రభుత్వానికి చేనేత రంగం అంటే చులకన భావం గా ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర బడ్జెట్లో రూ 294. 427 కోట్ల రాష్ట్ర బడ్జెట్లో చేనేత పేరు లేకపోవడం అన్యాయమని వారు తెలిపారు. ఎన్నికల ముందు చనేత రంగాన్ని ఉద్ధరిస్తామని చెప్పిన ప్రభుత్వం ఎన్నికల అనంతరం చేనేత రంగాన్ని విస్మరించడం బాధాకరమని వారు ఆందోళన వ్యక్తం చేశారు రాష్ట్రంలో నేటికీ ఐదు లక్షల మంది చేనేత కార్మికులు ప్రత్యక్షంగా పరోక్షంగా చేనేత వృత్తిపై ఆదారపడి జీవిస్తున్నారని అయినా రాష్ట్ర ప్రభుత్వానికి స్పృహ కూడా లేదని ఆదిశేషు తెలిపారు

## ఎక్సైజ్ దాడులలో బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు



పాలకొల్లు,మేజర్‌న్యూస్: ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ బుధవారం నిర్వహించిన దాడులలో ఆచంట మండలం వల్లూరు గ్రామానికి చెందిన గుబ్బల బాలాజీ అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 5 మద్యం బాటిళ్ళును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చెప్పారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు.

## బాలల దినోత్సవ పోటీల్లో హీల్ ఆంధ్ర పాఠశాల విద్యార్థుల ప్రతిభ



ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:బాలల దినోత్సవ సందర్భముగా అంధ విద్యార్థులకు తాడిగడప ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేది నిర్వహించిన జిల్లా స్థాయి పాటల, నృత్య మరియు పెయింటింగ్ పోటీల్లో హీల్ అంధ పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు బుధవారం ప్రిన్సిపాల్ బి. సాయిబాబు తెలిపారు. సీనియర్ పాటల పోటీలో ఇ.షాలిని, జూనియర్స్‌లో సి.హెచ్. కౌసల్య, ప్రథమ స్థానం, ఎ. సాయికృష్ణ చక్రిక కన్సలేషన్ బహుమతి, నృత్యం సీనియర్స్‌లో వై.అకాష్ ద్వితీయ, జూనియర్స్ లో టి. పూజిత ప్రథమ, ఎ. సాయికృష్ణ చక్రిక ద్వితీయ, పి. రాణి తృతీయ స్థానాలు సాధించగా,పెయింటింగ్ పోటీలో లీలా మాధురి ద్వితీయ, తేజ, హరి, ప్రవీణ్‌లు తృతీయ స్థానాలు సాధించారని చెప్పారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమములో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కోనేరు సత్య ప్రసాద్, సిఈఓ కూరపాటి అజయ్ కుమార్,అంధపాఠశాల చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎస్.రుష్మంత్ తదితరులు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు

## నేడు వట్లూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

ఏలూరు,మేజర్‌న్యూస్: 14 వ తేదీ గురువారం ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు వట్లూరు సబ్ స్టేషన్ పరిధిలోని సత్రంపాడు, ఆర్టీసీ కాలనీ,సత్రంపాడు ప్రధాన రహదారి, యాదవ్ నగర్, సౌభాగ్యలక్ష్మి ఆలయ ప్రాంతాలకు వార్షిక మరమ్మతుల నిమిత్తం కరెంట్ నిలిపివేయబడునని ఆపరేషన్, ఈపిడిసిఎల్ ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కె.యం.అంబేద్కర్ తెలిపారు. కనుక ప్రజలు సహకరించాలని కోరారు.

# కళలకే కాదు క్రీడాకారులకు పుట్టిల్లు పాలకొల్లు - ఆర్డీవో దాసిరాజు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లుకళలకే,కాదు క్రీడాకారులకు పుట్టినిల్లు అని నరసాపురం ఆర్డీవో దాసి రాజు అన్నారు. పాలకొల్లు కాస్మోపాలిటన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు చెరుకూరి బుద్దావతారం రాజు మెమోరియల్ అఖిల భారతస్థాయి సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపురం ఆర్డీవో దాసి రాజు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించడం గర్వంగా ఉందని అన్నారు. క్రీడలు పట్ల యువత ఆకర్షితులు కావాలని, క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని, చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలన్నారు , కాస్మో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు క్రీడల నిర్వహణలో తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయం అని కొనియాడారు. తొలుత టెన్నిస్ టోర్నమెంటును ఆర్డీవో దాసిరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో భాగంగా కొంతసేపు టెన్నిస్ ఆడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో టోర్నమెంట్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ స్వర్గీయ చెరుకూరి బుద్ధ అవతారం రాజును టెన్నిస్ పితామహుడుగా అభివర్ణించారు. ఔత్సాహిక యువ క్రీడాకారులను బుద్దావతారం రాజు ఎంతగానో ప్రోత్సహించారని, క్రీడలలో నైపుణ్యం సంపాదించేలా వెన్ను తట్టి వారిని ముందుకు నడిపించే వారని చెప్పారు. ఆయన భౌతికంగా లేకపోయినా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. సంస్థ స్థాపించి 25 సంవత్సరాలు అయిందని, ఎంతోమంది విద్యార్థులకు టెన్నిస్ పై మక్కువ పెంచి, వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దున ఘనత చేజకించుకున్నారని అన్నారు. ఆయన కుమారులు తండ్రిపై అభిమానంతో రూ.5 లక్షలు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. కార్యదర్శి అరిటాకుల రాంబాబు, సిహెచ్ వెంకటేష్ వర్మ, తహసిల్దార్ వై దుర్గా కిషోర్,భూన్‌రాజు, ఆర్ సత్యనారాయణరాజు, పద్మనాభ రాజు,రంగా ప్రసాదరాజు, ఏఎస్ఎన్ రాజు, డిటిడిసి బాబు, తదితరులు పాల్గొన్నారు,

## పది,ఇంటర్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన




**ద్వారక తిరుమల,మేజర్‌న్యూస్:** మానవత ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కెరీర్ గైడెన్స్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మండలంలో స్థానిక శ్రీ శ్రీనివాస జూనియర్ డిగ్రీ కళాశాల నందు జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్ పంగిడి గూడెం నందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు,పదవ తరగతి విద్యార్థులకు కెరియర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కెరియర్ గైడెన్స్ కమిటీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా చైర్మన్ రాధాపుష్ప కన్వీనర్ సత్యనారాయణ మూర్తి డైరెక్టర్ దావులూరి ప్రభాకర్ రావు మండల కమిటీ కన్వీనర్ ఆనంద్ కుమార్ గారు మండల కమిటీ వైస్ ప్రెసిడెంట్ చిన్న గారు తణుకు మండల ప్రెసిడెంట్ శారదా దేవి గారు కన్వీనర్ త్రిపుర రమేష్ పాల్గొనడం జరిగింది .విద్యార్థులకు వారి యొక్క భవిష్యత్తు గురించి విద్య యొక్క ఆవశ్యకత గురించి నైతిక విలువ ప్రాధాన్యత గురించి అనేక ఉదాహరణలతో రాధా పుష్పవతి అవగాహన కల్పించడం జరిగింది. మానవతా సంస్థ ప్రాముఖ్యత గురించి మండల చైర్మన్ డి ప్రభాకర్ రావు వివరించడం జరిగింది కన్వీనర్, ఇతర వక్తలు విద్యార్థులు ఏదో ఒక లక్ష్యాన్ని నిర్మించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని వివరించడం జరిగింది.కార్యక్రమ అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు గిఫ్టులు, మెమోంటోలు, సర్టిఫికెట్లను అందించారు.

## ప్రాణదాన ట్రస్టుకు ఉచిత మందులు



ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్: ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వహిస్తున్న ప్రాణదాన ట్రస్ట్ ఉచిత ప్రథమ చికిత్స కేంద్రానికి తెనాలి వాస్తవ్యులు శ్రీఏవి సాంబశివరావు ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉచిత ప్రథమ చికిత్స కేంద్రానికి కార్తీక మాసం స్వామివారి దర్శనానికి నడిచొచ్చే భక్తుల కోసం సుమారు 4వేల మంది ఉచిత మందులను ప్రథమ చికిత్స వైద్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కి విరాళంగా అందజేశారు.ఏ వి సాంబశివరావు విరాళానికి దేవస్థానం కమిషనర్, కార్యనిర్వాహణాధికారి ఎన్‌వి ఎస్ఎన్ మూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాచూరులో తపన ఫౌండేషన్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం





ఉంగుటూరు,మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తపన ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని బిజెపి ఉంగుటూరు నియోజకవర్గ కన్వీనర్ శరణాల మారుతీ రాణి అన్నారు. ఉంగుటూరు మండలం రాచూరి గ్రామంలో బుధవారం తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని మాలతీ రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2008 నుండి తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి జిల్లా వ్యాప్తంగా మహిళల స్వయం ఉపాధి కోసం కుట్టు శిక్షణ కేంద్రాలు, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ లు అందించటం, త్రాగునీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత మంచినీటి సరఫరా వాటర్ ట్యాంకుల ఏర్పాటు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.

రాచూరు గ్రామంలో మూడు నెలపాటు నిర్వహించే కుట్టు శిక్షణ ను ప్రతి ఒక్క మహిళ వినియోగించుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో రాచూరు సర్పంచ్ దారపురెడ్డి సీత, బిజెపి నాయకులు నగరపాటి సత్యనారాయణ, అడపా శోభారాణి, అడ్డా వెంకట సుబ్రమణ్యం, మెట్ట సత్యనారాయణ, వివి రామకృష్ణారెడ్డి, డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ముదినేపల్లిలో గ్రంథాలయ వారోత్సవాలు



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్** :57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణ వివరాలు ముదినేపల్లి గ్రేడ్ 3 శాఖ గ్రంథాలయ అధికారిని ఎం శ్రీదేవి వివరించారు. ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహించే వారోత్సవాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రారంభిస్తారు. తొలి రోజు 4,5 తరగ తుల విద్యార్థులకు నీతిపద్యాలు , గేయాలు , లెమన్ స్పూన్ , ఆటలు . 15న పుస్తక ప్రదర్శన,16న గ్రంథాలయ ఉద్యమంలో కీలక వ్యక్తులపై ఉపన్యాసాలు, 17న 9,10 తరగతిలకు వక్తృత్వ పోటీ ,మాతృభాష ప్రాముఖ్యత , 18న 7,8,9 తరగతుల వారికి క్విజ్ పోటీలు , 19న మహిళ దినోత్సవంలో ఆటల పోటీలు , అవగాహనసదస్సు , ముగ్గుల పోటీలు , 20న డిజిటల్ గ్రంథాల యలపై అవగాహన, బహుమతుల ప్రధానం జరుగుతుందని తెలిపారు.

## నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు



ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్ శాఖా గ్రంథాలయం నందు ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు 57వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహణలో భాగంగా వారోత్సవాల నిర్వహణ కరపత్రము మరియు పోస్టర్లను మండల ఎం ఆర్ ఓ జీ వి సుబ్బారావు ఆవిష్కరించారు.స్థానిక గ్రంథాలయం నందు వారం రోజులు పాటు (నవంబర్ 14నుండి 20వరకు ) వివిధ అంశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పాఠకులు, విద్యార్థులు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని గ్రంథాలయాధికారిణి శ్రీమతి.జి. బంగారు పాప తెలియజేశారు.

## లైబ్రరీ వారోత్సవాలకు హాజరవ్వండి





నర్సాపురం, మేజర్‌న్యూస్ : ఈనెల 14 నుండి ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వారోత్సవాలకు హాజరు కావలసిందిగా ప్రముఖులు, విద్యాసంస్థల నిర్వాహకులను గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కే జే ఎల్ ఎస్ కుమారి ఆహ్వానించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, కేజీహెచ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నల్లంరాజు తదితరులను కలిసి ఆహ్వాన పత్రాలను అందించారు. వారం రోజులపాటు జరిగే ఉత్సవాలలో విద్యార్థులు, పుస్తక ప్రియులు హాజరయ్యేలాగా సహకారం అందించాలని ఆమె కోరారు.

## వాహనాలు తనిఖీల్లో భాగంగా రెండు బైక్‌లు స్వాధీనం



కైకలూరు,మేజర్‌న్యూస్: జిల్లా కె.శివ ప్రతాప్ కిషోర్ ఉత్తర్వుల మేరకు, డి.ఎస్.పిశ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో, కైకలూరు టౌన్ సీఐ రాబట్టిన సమాచారం మేరకు, ఎస్సై వెంకట్ కుమార్ వారి సిబ్బందితో రైల్వే స్టేషన్ దగ్గర వాహనాలు తనిఖీల్లో భాగంగా వట్లూరు గ్రామానికి చెందిన కడవకొల్లు మణికంత టౌన్ పోలీస్ స్టేషన్ వారు అరెస్టు చేసి అతని వద్ద నుండి 2 బైకులు స్వాధీన పరచుకున్నారు.

# ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా స్టీవెన్



**విజయవాడ/ ఏలూరు,మేజర్‌న్యూస్ :** నూతనంగా ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ స్కూల్‌టీచర్స్ అసోసియేషన్(ఏపీఎస్‌టిఏ)11 మంది సభ్యులతో కోర్‌కమిటీ ఈనెల 12వ తేదీన ఆవిర్భవించింది. రాజధాని అమరావతిలో 'బడి –బాధ్యత ౹– భవిష్యత్' నినాదంతో నూతన కమిటీని (అడ్‌హాక్) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏలూరు జిల్లాకు చెందిన సీనియర్ ఉపాధ్యాయ నాయకుడు జి.జే..ఏ.స్టీవెన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. స్టీవెన్ ఏలూరు జిల్లాలోని ఎంపీపీఎస్ వైయస్సార్ నగర్ నందు ఎస్ జి టి గా పని చేస్తున్నారు. ఉపాధ్యాయ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావటం, సమస్యలు పరిష్కారం అయ్యే విధంగాచొరవతీసుకోవటం, ఉపాధ్యాయులతో సత్సంబంధాలు కలిగి ఉండటం, పని చేసిన ప్రతి పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా కృషి చేయుటము,దాతలను పాఠశాలలకు రప్పించి మౌలిక వసతులును మెరుగుపరచడం మిగిలిన సంఘాల పట్ల, నాయకుల పట్ల,సోదర భావంతో మెలగటము, రాష్ట్ర విద్యా ఉన్నతాధికారులతో మంచిసంబంధాలు కలిగిఉండటం, ఉపాధ్యాయుల సమస్యల చిత్తశుద్ధి కలిగి నేడురాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా ఎంపిక కావడం పట్ల పలువురు హర్షణ వ్యక్తం చేస్తున్నారు.సీనియర్ ఉపాధ్యాయులు వడ్డెగూడెం ఎంపీ యూపీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కాటి వెంకటరమణ , తోట ప్రసాద్, పెదయాగినమిల్లి ప్రధానోపాధ్యాయుడు పిట్ట ఫెడరిక్ బాబు, ఉర్లగంధర్ రావు, పోనంగి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు కందుల రాంబాబు, మొదలగువారు అభినందనలు తెలియజేశారు.ఈసందర్భంగా స్టీవెన్ మాట్లాడుతూ త్వరలోనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కలిసి ఉపాధ్యాయ సమస్యలపై చర్చిస్తామని,ఈసంఘంలోఅన్ని మేనేజ్మెంట్లకు సంబంధించిన, అన్ని కేడర్లకు సంబంధించిన, అన్ని సమస్యలపై పని చేస్తామని, త్వరలోనే అన్ని జిల్లాల కమిటీలు ఏర్పాటు చేసి,వారి ద్వారా మండల కమిటీలు కూడా ఏర్పాటు చేస్తామని,మండల కమిటీలు జిల్లా కమిటీల అయిన తర్వాత పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# గ్రంథాలయ వరోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరించిన ఆర్డిఓ దాసి రాజు

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ఈనెల 14 నుండి 20 వరకు జరిగే గ్రంథాలయ వారోత్సవాల గోడ పత్రికను ఆర్డీవో దాసిరాజు బుధవారం ఆవిష్కరించారు.రాష్ట్ర పౌర గ్రంథాలయ సంచాలకులు,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఉత్తర్వులు ప్రకారము ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రేడ్ వన్ లైబ్రరీయన్ కేజేఎస్ఎల్ కుమారి తెలిపారు. ఈనెల 14న వారోత్సవాలు ప్రారంభం బాలల దినోత్సవం, చిత్రలేఖనం పోటీ, 15వ తేదీ పుస్తక ప్రదర్శన డ్రగ్స్ పై అవగాహన సదస్సు,పత్రిక పఠనం పోటీలు, 16వ తేదీ గ్రంథాలయ ప్రముఖులు కు నివాళి వ్యాసరచన పోటీలు, 17వ తేదీ కవి సమ్మేళనం కవితల పోటీ పాటల పోటీలు, 18 వ తేదీ చదరంగం పోటీలు మ్యూజికల్ చైర్స్ పోటీ,19వ తేదీ మహిళా దినోత్సవం క్విజ్ పోటీలు, 20వ తేదీ ముగింపు సభ బహుమతి ప్రధానం జరుగును. గ్రంథాలయ అభివృద్ధి సంఘం సభ్యులు పండ త్రినాథ్, సుధీర్ మోహన్,రేంగినీడి సుబ్బారావు,రెడ్డప్పా ధావేజి,గ్రేడ్ వన్ లైబ్రరీయన్ కే జేఎస్ ఎల్ కుమారి కోరుచున్నారు.



# లోన్ యాప్,సైబర్ మోసాలపై అవగాహన కల్పించండి





## కొయ్యలగూడెం పిఎస్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ : పోలవరం సబ్ డివిజన్పరిధిలోని కొయ్యలగూడెం పోలీసు స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖలో భాగంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణపై సమీక్ష చేశారు.సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా వేయాలని సూచన చేశారు.బాల్య వివాహాలు, సాంఘిక దురాచారాల కట్టడికి చర్యలు తీసుకోవాలని,లోన్ యాప్, సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని కోరారు. పోలీసు స్టేషన్, పరిసరాలను సందర్శించి స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ లోతుగా పరిశీలించారు.రిసెప్సన్ సెంటర్, లాకప్ గదులను పరిశీలించి పోలీసు స్టేషన్లకు వచ్చే పిటీషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని ఎస్పి సూచించారు.పోలీసు స్టేషన్ విధుల్లో పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డును సమీక్షించారు.కొయ్యల గూడెం పోలీసులు గతములో సీజ్ చేసి స్టేషన్ ఆవరణలో ఉంచిన వాహనాలు ఏఏ నేరాలకు సంబంధించినవో అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని పరిస్థితులను ఎస్ఐ, సి.ఐలోను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సరిహద్దుగ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ఇసుక, పేకాట, క్రికెట్ బెట్టింగ్, నాటు సారా తయారీ, అమ్మకం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. బాల్య వివాహాలు, సాంఘిక దురాచారలకు అడ్డుకట్ట వేయాలన్నారు. లోన్ యాప్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు. మహిళలకు రక్షణ కల్పించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అభయ మహిళా రక్షక దళాలను స్కూల్ వద్ద కాలేజీలు వద్ద బస్టాండ్ వద్ద గస్తీ తిరిగేలగ మహిళా సిబ్బందిని వినియోగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.జిల్లా ఎస్పీతో పాటు పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు, సిఐ బాల సురేష్ బాబు, కొయ్య లగూడెం ఎస్ఐ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెలుగు సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ ఎస్వికెపి అండ్ డాక్టర్ కె ఎస్ రాజు ఆర్ట్సుఅండ్ సైన్స్ కళాశాల అటానమస్ మరియు ఆదికవి నన్నయ యూనివర్సిటీ,మద్రాస్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ తెలుగు సదస్సు ఈనెల 27,28 తేదీల్లో నిర్వహిస్తునట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి అప్పారావు తెలియజేశారు.ఈసదస్సు "విశ్వర్షి వాసిలివాఙ్మయవరివస్య"అనే అంశంపై నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈసదస్సు బ్రోచర్ నన్నయ యూనివర్సిటీ ఇన్చార్జి వి.సి ఆచార్య వై.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎస్‌వికెపి అండ్ డాక్టర్ కెఎస్‌రాజు ఆర్ట్సుఅండ్ సైన్స్ కళాశాల అటానమస్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు,ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు, తెలుగుశాఖ పూర్వ విభాగాధిపతి ఆచార్య రంకి రెడ్డి రామ్మోహన రావు, నన్నయ యూనివర్సిటీ తెలుగు విభాగాధిపతి సదస్సు కన్వీనర్ డాక్టర్ కె.వీ.డి వరప్రసాద్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగాధిపతి షేక్ ఆదాంషా, అధ్యాపకులు కె.సురేష్ బాబు, కె.వి సుబ్బారావు పాల్గొన్నారు.

## 15న నర్సాపురంలో రెవిన్యూ అధికారుల సమావేశం



నర్సాపురం,మేజర్‌న్యూస్: ఈనెల 15న నర్సాపురంలోని తెల్లగా కళ్యాణ మండపంలో డివిజన్ స్థాయి రెవిన్యూ అధికారుల సమావేశం జరుగుతుందని ఆర్డీవో దాసిరాజు తెలిపారు.ఈ సమావేశా నికిజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డితో పాటు, జిల్లా సర్వేయర్, సర్వే ఇన్స్పెక్టర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ మండల తాసిల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ద్వారా అందిస్తున్న సేవలు, పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు కుటుంబ ధ్రువ పత్రం, రిసర్వే సమస్యలు, కుల ధ్రువీకరణ పత్రాలు తదితర రెవెన్యూకు సంబంధించిన విషయాలుపై ఫిర్యాదులు స్వీకరిస్తారని ఆర్డీవో తెలిపారు.

## వేరుశనగ పంటలో జాగ్రత్తలు వహించాలి

ఏడిఈ అనిల్ కుమారి



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని తుర్పుతాళ్లు రైతు సేవా కేంద్రాల పరిదిలో పోలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. బుధవారం జరిగినఈ కార్యక్రమంలో ఏడిఈఈ అనిల్ కుమారి మాట్లాడుతు వేరుశెనగ పంట పొలాలను సందర్శించి కలుపు యాజమాన్యం గురించి వివరించారు . కలుపు మొక్కలు పంటకు పోటీ రావడం వల్ల చేను ఎదుగుదల కష్టతరంగా మారుతుందని కలుపు వల్ల పంట దిగుబడి 25 నుండి 50% వరకు తగ్గే అవకాశంఉందన్నారు.పంట సమయంలో 28 నుండి 42 రోజులు మద్య కలుపు ఏరివేత చేపటాలని, 60 రోజులు వరకు పంటలో కలుపు మొక్కలను పూర్తిగా తొలగించాలని అన్నారు.గింజలు ఏర్పడే సమయంలో పంట మొక్క వేరు భాగంలోఉండె మట్టి కదలకుండా జాగ్రత్తపడాలని,ఈ సమయం ముంధే కలుపు మొక్కలు తొలగించాలనిసూచించారు.ఈకార్యక్రమంలో ఎ.ఇ.ఓ.ఐ.లక్ష్మీ నారాయణ, వి.హెచ్.ఎ. జీవన్, వి.ఆర్.ఓ. డెవిడ్, ఎ.హెచ్.ఎ. దిలీప్, రైతులు కొండేటి రాంబాబు,అడ్డాల బాలబాలాజీ,కృష్ణ, ముక్తీశ్వరావు,ఈవన గోకర్ణేశ్వరావు, నాగ మునేశ్వరావు తదితరులు, పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులను ఆదుకొనేందుకు అధిక ప్రాధాన్యత





### ప్రతి కార్యాలయంలో పిర్యాదుల పరిష్కార అధికారుల నియామకం
### స్లాట్ ప్రకారం ప్రతి బుధ, శనివారాల్లో సదరమ్ సర్టిఫికెట్లు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** విభిన్న ప్రతిభావంతులను ఆదుకోవడంలో అధిక ప్రాధాన్యతనిస్తామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి భరోసా ఇచ్చారు.స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా ప్రతిశాఖలోను ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు.మండల, డివిజన్, జిల్లాస్థాయిలో సంబంధిత కార్యాలయాల్లో 15రోజుల్లో పిర్యాదుల పరిష్కార అధికారులను నియమించి నివేదిక సమర్పించాలన్నారు.అదే విధంగా స్లాట్ ప్రకారం ప్రతి బుధ, శనివారాల్లో సదరమ్ సర్టిఫికెట్లు జారీకి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి నెల నాల్గవ శనివారం ఆశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో సంబంధిత అసోషియేషన్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈసమావేశానికి లీడ్‌బ్యాంక్ మేనేజరును కూడా ఆహ్వానించాలని తద్వారా చిరువ్యాపారాలు చేసుకునేందుకు ముద్ర, తదితర రుణాలను పొందేందుకు అవగాహన కల్పించాలన్నారు. మానసిక అంగవైకల్యం తదితరాలతో ఉన్న విభిన్న ప్రతిభావంతులను సంరక్షించే విషయంలో తీసుకోవల్సిన అంశాలపై వారి తల్లిదండ్రులకు డిశంబరు నెలలో ప్రత్యేక నిపుణులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో డిశంబరు నెలలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం, జనవరి 4న లూయూస్ బ్రెయిలీ జన్మదినం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. 10వ తరగతి చదువుచున్న విభిన్న ప్రతిభావంతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక విద్యాబోధన అందించాలన్నారు. అదే విధంగా చెవిటి, మూగ కలిగిన విభిన్న ప్రతిభావంతులకు ఆయా పాఠశాలల్లో వారి సంఖ్యనుబట్టి సైగలతో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచాలన్నారు. సమావేశంలో జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల పెన్షన్ విషయమై పలు అంశములు, సింగల్ రేషన్ కార్డుల మంజూరు, విభిన్న ప్రతిభావంతులకు పోలీస్ శాఖ ద్వారా రక్షణ మున్నగు అంశములతో పాటు సదరం ధ్రువ పత్రముల నందలి తప్పుల సవరణ నిమిత్తం అనగా విభిన్న ప్రతిభావంతుని పేరు, తండ్రి పేరు, అడ్రస్, పుట్టిన తేదీ మున్నగు విభిన్న ప్రతిభావంతుని సమాచారము వైకల్య శాతం మినహా మిగిలిన సమాచారం ఎడిట్ చేసుకొనుటకు ప్రత్యేక ఆప్షన్ ప్రవేశ పెట్ట వలసినదిగా కోరారు. సదరు విషయమై డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు వివరణ ఇస్తూ సదరం ధ్రువ పత్రముల నందలి తప్పుల సవరణ నిమిత్తం విభిన్న ప్రతిభావంతులు దరఖాస్తు చేసుకొనినచో వారి పెన్షన్ నిలుపుదల చేయబడుచున్నది అనే అపోహలు కలవనియు, అటువంటి అపోహలు నిజము కాదనియు, కావున, విభిన్న ప్రతిభావంతులు నిర్భ్యంతరముగా సదరం ధ్రువ పత్రముల నందలి తప్పుల సవరణ చేసుకోవచ్చునన్నారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ చొరవ అభినందనీయం..

విజువల్ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ ప్రెసిడెంట్ జి.డి.వి.ఎస్.వీరభద్ర రావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారు ఎంతో సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. దివ్యాంగులు తెలుపుకున్న పలు సమస్యలను ఎంతో ఓపిగ్గా విని వాటి పరిష్కారానికి స్పష్టతతో కూడిన ఆదేశాలను సంబంధిత అధికారులకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

సమావేశంలోజిల్లాన్యాయ..సేవాధికారసంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్,అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఎడి రామ్ కుమార్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పద్మావతి, డిఎంహెచ్ఓ ఎస్. డా.శర్మిష్ఠ, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా.రాజీవ్,డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్.రాజు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు జి.డి.వి.ఎస్.వీరభద్ర రావు జి.రాధారాణి బి.గిడియన్ విదుదల యుగంధర్ సి. హెచ్.జాకబ్ జి.ప్రవీణ్ వర్మ విభిన్న ప్రతిభావంతుల స్వచ్ఛంద సేవా సంస్థల నుండి డి.శ్రీనివాస రెడ్డి, డోమినిక్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి 20 వరకు జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు

### బాలలకు రాజ్యాంగంలో జీవించే హక్కు అభివృద్ధి చెందే హక్కు పాల్గొనే హక్కు రక్షణ పొందే హక్కులు
### రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డా:జె రాజేంద్రప్రసాద్ వెల్లడి

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఆదేశాల సారం ఈనెల 14 గురువారం నుండి నుండి 20 వ తారీకు వరకు బాలల హక్కుల వారోత్సవాలు జరపబడతాయని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్:జె రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక బాలలు ఉన్న దేశం మన భారతదేశం కనుక బాలలు ఏ దేశానికైనా అత్యంత విలువైన ఆస్తి బాలలే అన్నారు. వారికి భారత రాజ్యాంగం ప్రకారం ప్రధానంగా వారికి హక్కులు నాలుగు. అవి జీవించే హక్కు , అభివృద్ధి చెందే హక్కు , పాల్గొనే హక్కు , రక్షణ పొందే హక్కులని తెలిపారు. ఈ నాలుగు హక్కులని ఆధారంగా చేసుకుని ప్రతి ఒక్క బిడ్డ తన జీవితకాలంలో స్వేచ్ఛగా జీవించడానికి,సమగ్రంగా అభివృద్ధి చెందడానికి, షరతులు లేకుండా పాల్గొనడానికి, సామాజికంగా అన్ని వ్యవస్థల నుండి రక్షణ పొందడానికి, మనమందరము కలసి కృషి చేసి రక్షణ సంరక్షణ కల్పించాల్సిన అవసరమందన్నారు.



ఈ విధంగా మనందరం కృషి చేస్తే ప్రతి ఒక్క బిడ్డ దేశం ఉత్పాదక వయోజనంగా బాధ్యతాయుతమైన పౌరుడిగా తయారు చేయవచ్చు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో మొత్తం 26 జిల్లాల్లో సుమారుగా ఇప్పటివరకు 18 జిల్లాలను సందర్శించి అక్కడ ఉన్నటువంటి బాలబాలికలతో పనిచేస్తున్న ప్రభుత్వ శాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయడం సమీక్షలు చేయటం జరిగినదని తెలిపారు. అంతేకాకుండా సభ్యులుగా ఉన్న తాను ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణ, ఎన్టీఆర్, చిత్తూరు, అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలలో బాలబాలలకు సంబంధించిన సమస్యలు నేరుగా ఆయా సందర్భాల్లో సంబంధిత జిల్లా స్థాయి అధికారులకు సూచనలు చేసి ఆ సమస్యలను పరిష్కారం అయ్యే దిశగా ఆయన కృషి చేయడం జరిగిందన్నారు.ఈ కమిషన్ ప్రధానంగా కమిషన్ ఫర్ ప్రొడక్షన్ చైల్డ్ రైట్స్ 2005 చట్టం ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందనివివరించారు.

ఎవరైనా సామాన్య వ్యక్తులు కానీ ప్రభుత్వాధికారులు కానీ లేదా వ్యవస్థలు కానీ బాలల హక్కు లను ఉల్లంఘించిన సందర్భంలో నేరుగా ఆ కేసులను స్వీకరించి సుమోటోగా నోటీసులు జారీ చేసి విచారణ చేయించే అధికారం ఉందని తెలిపారు.బాలల హక్కుల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# కార్యకర్తల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

### ఆగడాలలంకలో జిల్లా అధ్యక్షుడు 'గన్ని'తో కలిసి పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన ఎంపీ మహేష్ కుమార్





**భీమడోలు,మేజర్‌న్యూస్ :** కార్యకర్తల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. భీమడోలు మండలం ఆగడాలలంకలో తెదేపా జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఆగడాలలంక ప్రధాన కూడలిలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ మహేష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని ఎంపీ తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ద్వారా అనేక ప్రయోజనాలు పొందే అవకాశం ఉందని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు. రూ. 100 సభ్యత్వంతో రూ.5లక్షల బీమా సౌకర్యాన్ని తెలుగు దేశం పార్టీ కల్పిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. బీమా సదుపాయంతో పాటు విద్య, వైద్యం వంటి సదుపాయాలు పార్టీ కల్పిస్తుందని చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధినేత చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో ఏలూరు పార్లమెంటు పరిధిలో అత్యధిక సభ్యత్వాలు పూర్తి చేయాలని ఎంపీ మహేష్ కుమార్ సూచించారు.

# రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు తీవ్ర అన్యాయం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు తీవ్రమైన అన్యాయం జరి గిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కడుపు కన్నయ్య ఆరోపించారు.

రాష్ట్ర బడ్జెట్లో రెండు లక్షల 94000 అనేక రంగాలకు కేటాయింపులు చేసి చేనేతకు కేటాయింపులు చేయకపోవడం చాలా దారుణమని కన్నయ్య పేర్కొన్నారు. వ్యవసాయం తర్వాత రెండో పెద్ద పరిశ్రమగా రాష్ట్రంలో చేనేత పరిశ్రమ ఉందన్నారు . రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి 2000 కోట్ల రూపాయలు కేటాయించి చేనేతను ఆదుకోవాలని కడుపు కన్నయ్య డిమాండ్ చేశారు.

# 15న సిపిఐ ఆధ్వర్యంలో కొల్లేరు పరిరక్షణ సదస్సు

### జాతీయ కార్యదర్శి కె నారాయణ రాక

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కొల్లేరు సరస్సు పరిరక్షణకై సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3:30 గం లకు ఏలూరు ఆర్ఆర్ పేటలో ఉన్న సిపిఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తిభవనంలో సదస్సు జరుగుతుందని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సదస్సులో సిపిఐ జాతీయ సమితి కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు, ఏలూరు జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్,పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు పాల్గొంటారని తెలిపారు.ఈ సదస్సులో సిపిఐ పార్టీ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, కొల్లేరు సరస్సు పరిరక్షణ కోరే అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు.

# చిన్నారులతో మమేకమైన జాయింట్ కలెక్టర్,జిల్లా ఎస్పీ





## బాలల పుస్తకాల కోసం మొబైల్ బోధి బస్సు ఏర్పాటు

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన దగ్గర్నుంచి ప్రజలకు దగ్గరగా ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేస్తున్న నేపథ్యంలో ఇంచార్జి ఐటీడీఏ పీ.వోగా పని చేస్తున్న జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న అన్ని గ్రామాలలో బాలబాలికలకు పుస్తకాల ప్రదర్శన కొరకు మొబైల్ బోధి బస్సును ఏర్పాటు చేసి ఏజెన్సీలో ఉన్న అన్ని మండలాలను ఉన్న గ్రామాలలో బోధి బస్సు ద్వారా పిల్లలకు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా బుట్టాయిగూడెం మండలం రెడ్డి గూడెం గ్రామంలో బోధి బస్సు ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో చిన్న పిల్లలకు మొబైల్ బస్సు పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసి సదరు పుస్తకాలలో ఉన్నటువంటి విషయాలను గురించి బాల బాలిక లకు తెలియ చేసి చిన్న పిల్లలకు అర్థమయ్యే బాషలో పుస్తకాల్లో ఉన్న చిన్న చిన్న కథలు గురించి జెసి పి. దాత్రి రెడ్డి , జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిషోర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ , జాయింట్ కలెక్టర్ చిన్న పిల్లలతో మమేకమై వారితో వారి ఆశయాలను గురించి ప్రతి ఒక్క బాలబాలికను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి గూడెం గ్రామ కాపురస్తులు కొంతమంది వారి గ్రామంలో స్కూల్ నిర్మాణానికి సహాయం చేయమని జాయింట్ కలెక్టర్ గారిని అభ్యర్థించగా వారు సంపూర్ణమైన టువంటి సహాయ సహకారలను అందిస్తానని హామీ ఇచ్చారు. వీరితో పాటుగా పోలవరం డిఎస్పీ వెంకటేశ్వరరావు పోలవరం ఇన్స్పెక్టర్ బాలసురేష్‌బాబు,ఐటీడీఏ ఏపీవో నాయుడు,స్థానిక తహశీల్దారు, ఐటీడీఏ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఆశావర్కర్లు ఏఎన్ఎంలు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక వ్యాయామానికి, మానసిక వికాసానికి దోహదం





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పెరేడ్ గ్రౌండ్ లో ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం పోలీస్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలను జండా ఊపి ప్రారంభించారు. పోటీలలో 100 మీటర్ల పరుగు పందెం వాలీబాల్ లాంగ్ జంప్ షాట్ పుట్ తదితర స్పోర్ట్స్‌లో విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించి సదరు పోటీలలో గెలుపొందిన వారికి 14 వ తేదీ గురువారం బాలల దినోత్సవం లో బహుమతి ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాలల మనోవికాసానికి, శారీరక వ్యాయామానికి క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే చదువులలో ముందంజలో ఉంటారని,నిత్యం వ్యాయామానికి సమయాన్ని కేటాయించాలని దాని వలన ఆరోగ్యంగా విద్యార్థినీ విద్యార్థులు ఉంటారని వివరించారు. 20 సంవత్సరాలు పాటు కష్టపడి చదివితే 80 సంవత్సరాలు పాటు తల ఎత్తుకొని జీవిస్తారని, తల్లిదండ్రుల ఆశయ సాధన కొరకు విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని జిల్లా ఎస్పీ హితవు పలికారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు ,ఏఆర్ అదనపు ఎస్పి ఎన్ఎస్ఎస్ శేఖర్,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీహరి ,ఆర్.ఐ పవన్ కుమార్,శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు వివి స్రవంతి, ఆర్.ఎస్.ఐ నరేంద్ర,పోలీస్‌అధికారులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారుల ఖాతాలకు ఎన్పీసీఐ లింక్ చేయాలి





**భీమవరం, మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు జమ అయ్యేందుకు ఎన్.పి.సి.ఐ లింకును వారి బ్యాంకు ఖాతాలకు అనుసంధానం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని అందరు మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వార్డు అడ్మిన్ సెక్రటరీలతో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వివిధ రకాల ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవ్వాలంటే ఎన్పిసిఐ బ్యాంక్‌ఖాతాకు అనుసంధానం చేయాల్సి వుందని, ఇందుకు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. జిల్లాలో బ్యాంకు లింకుకాని ఖాతాలు రెండు లక్షల 50 వేలు పైచిలుకు ఉన్నవని అన్నారు. బ్యాంకు ఆకౌంటు ఉన్న ప్రతి ఒక్కరు బ్యాంకు మేనేజర్ వద్దకు వెళ్లి ఎన్.పి.సి.ఐ బ్యాంకు లింకు అనుసంధానం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని స్థానిక పోస్ట్ ఆఫీసుద్వారాకూడా లింకును అనుసంధానం చేసుకోవచ్చు న్నారు. జిల్లాలోని గృహములు ఇంకా జియోట్యాగ్ పూర్తికానివి రెండు, మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నరసాపురం, ఆకివీడు, కాళ్ల, పోడూరు, ఆచంట, పాలకోడేరు, వీరవాసరం, పాలకొల్లు అర్బన్, పెనుగొండ, తదితరు మండలాలు చాలా తక్కువ శాతం చేయటం జరిగిందని మూడు రోజుల్లో పూర్తి చేసి నివేదికను అందజేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో టాయిలెట్స్ టిఎంఎఫ్ రిపోర్ట్ తో ఐఎంఎంఎస్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లాలోని 90 చోట్ల మున్సిపాలిటీలు, మండలాలు ఆధార్ తప్పిదాలు ఉన్న విద్యార్థులకు ఆపార్ రిజిస్ట్రేషన్ ప్రతి విద్యార్థికి ఉండాలని, తప్పుల సవరణ చేయడం కోసం ఈ నెల 12 నుండి 28వ తేదీ వరకు ప్రభుత్వం నుండి ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహణకు అనుమతి తీసుకోవడం జరిగిందని అన్నారు. ఎంతమంది పిల్లలు ఉన్నది గుర్తించి సవరణ చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది హాజరు70 శాతం మాత్రమే నమోదు అవుతుందని, తప్పనిసరిగా నూరు శాతం నమోదు అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఈ గూగుల్ మీట్‌లో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప.గో.జిల్లాలో విరివిగా జరుగుచున్న

# ఇసుక రవాణా

## ఒక్కరోజే 157 లోడుల తరలింపు



**భీమవరం, మేజర్ న్యూస్:** జిల్లా యంత్రాంగం నిరంతర సంప్రదింపులతో జిల్లాకు విరివిగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఔరంగాబాద్, పెం డ్యాల, పందలపర్రు, తీపర్రు రీచల్ నుండి బుధవారం ఒక్కరోజే 157 లోడ్లు వాహనాల ద్వారా తరలించడం జరిగిందని తెలిపారు. వినియోగదారునికి అందుబాటు ధరలో ఇసుక లభ్యం అవుతుందని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ఎవరికి ఇసుక అవసరమైన మధ్యవర్తులను సంప్రదించకుండా నేరుగా ఇసుక రవాణా వాహనం కొరకు జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఇసుక ఫెసిలిటేషన్ సెంటర్ నెంబర్లకు 93914 45753, 86682 91997, 81869 39223, 95501 75144, 80991 99883, 91820 37274 ఫోన్ చేసి పొందవచ్చునని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమకూర్చిన వాహనాల ద్వారా ఇసుకను పొందడం సులభతరం అని తెలిపారు. సంబంధిత వాహనంలో వినియోగదారుడు నేరుగా రీచ్ కు చేరుకుని ఆధార్ కార్డు ద్వారా ఉచిత ఇసుకను టన్ను ఒక్కింటికి నిర్దేశించిన చార్జీలను చెల్లించి పొందవచ్చునని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# వికసిత భారత్ నిర్మాణంలో సహకార సంఘాల కీలక పాత్ర



భీమవరం,మేజర్‌న్యూస్ :వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాలు ముఖ్యపాత్ర పోషించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేటు జిల్లా ఛాంబర్ నందు రాష్ట్ర సహకార యూనియన్ 71వ అఖిల భారత సహకార వారోత్సవాల గోడ పత్రికను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వికసి భారత నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర కీలకమన్నారు. నవంబరు 14 వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాలో సహకార సంఘాల వారోత్సవాలు ఘనంగా జరిగేలా చూడాలన్నారు. నవంబరు 14 వ తేదీన సహకార మంత్రిత్వ శాఖ యొక్క క్రొత్త కార్యక్రమాల ద్వారా సహకార ఉద్యమంలో బలోపేతం చేయడం,15వ తేదీన సహకార సంఘాలలో నూతన ఆవిష్కరణలు, సాంకేతిక, సుపరిపాలన, 16వ తేదీ వ్యవస్థాపకత ఉపాధి కల్పన, నైపుణ్య అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాల పాత్ర, 17వ తేదీ సహకార సంస్థల వ్యాపార ప్రయోజిత సంస్థలుగా రూపాంతరం, 18వ తేదీ సహకార సంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించుట, 19వ తేదీ మహిళలు యువత, బలహీన వర్గాల కొరకు సహకార సంఘాలు, 20వ తేదీ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో మరియు మెరుగైన ప్రపంచ నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ సందర్భంలో డిసివో యం.నాగరాజు, డిఎల్ సివో కె.వెంకటేశ్వరరావు,అసిస్టెంటు రిజిస్ట్రార్లు పి.రాం దాసు,ఇ.పూర్ణచంద్రరావు,సిబ్బంది ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.